క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ

కూసుమంచి: కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన వైద్యాధికారిగా బి.కిషోర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న వైద్యాధికారి శ్రీనివాస్ ఉన్నత విద్య నిమిత్తం వెళ్లగా ఆయన స్థానంలో కొత్తగూడెం సీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న కిషోర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కిషోర్‌కు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

శంకుస్థాపన

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండాలో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణానికి గ్రామ కార్యదర్శి రామకృష్ణ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు, మోహన్,శ్రీనివాస్, రామయ్య, పిచ్చయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెస్పీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తిరుమలాయపాలెం: మహాజన సోషలిస్టు పార్టీ(ఎమ్మెస్పీ) 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం తిరుమలాయపాలెంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకుడు చింతిరాల నాగభూషణం కేక్ కట్ చేశారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు పింఛన్ పెంపు కోసం మందకృష్ణమాదిగ కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగిడిపల్లి బాబు, రాంగోపాల్, షరీఫ్, గొర్రెపాటి దర్గయ్య, చింతిరాల నవీన్ పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల నిరసన



ఫిర్యాదు అందిస్తున్న నాయకులు

కూసుమంచి: బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫోన్‌ను సీఎం కేసీఆర్ హ్యాక్ చేయించటం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుర్రా ఉపేంద్ర సాహూ అన్నారు. బుధవారం కూసుమంచిలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. అనంతరం బీఎస్పీ నాయకులు హ్యాకింగ్‌పై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఎరకుపల్లి నాగేశ్వరరావు, బి.ఉపేందర్, నాగరాజు, శ్రీకాంత్, రమేష్, భద్రయ్య, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల ఆందోళన



ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

ఖమ్మంక్రైం: నగరంలోని టూటౌన్ ప్రాంతంలో న్యాయవాద దంపతులు మోజేష్ క్రిష్టఫర్, ఆవుల అనురాధపై జరిగిన దాడి ఘటనపై టూటౌన్ పోలీసులు స్పందించలేదని ఆరోపిస్తూ న్యాయవాదులు స్టేషన్ ఎదుట బుధవారం ఆందోళనకు దిగారు. దాడి చేసిన కర్నాటి భానుప్రసాద్, అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్‌ఐ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. బార్ అసోసియేషన్ బాధ్యులు స్వర్ణకుమారి, సుగుణరావు, దిలీప్, శేఖర్‌రాజా, రాంబాబు, చరణ్, వెంకటనారాయణ, వెంకట్, బచ్చలకుమార్, వెంకటేశ్వర్లు, బాబు, శివ పాల్గొన్నారు. కాగా, భానుప్రసాద్ తదితరుల పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అంధులకు మార్గం చూపిన బ్రెయిలీ

ఖమ్మంగాంధీచౌక్: అంధులు తేలికగా చదవగలిగి, రాయగలిగే లిపిని కనుగొన్న మహనీయుడు లూయి బ్రెయిలీ అని ఖమ్మం అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఎం.కవిత అన్నారు. లూయి బ్రెయిలీ జయంతి వేడుకలను బుధవారం గట్టయ్య సెంటర్‌లో ఉన్న రోటరీ ఆర్టిఫీషియల్ లింబ్ సెంటర్‌లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశాక ఆమె మాట్లాడారు. ఖమ్మం రూరల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి బి.సరస్వతి, పర్యవేక్షకులు జె. శ్రీనివాస్‌రావు, ఎస్.వీరబాబు, పి.రాంమూర్తి, జె.గణేష్, జ్యోతినివాస్ పాఠశాల ఉపాధ్యాయులు, అంధులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	అవతార్–2
వినోద	ఖుషి
సాయిరాం	అవతార్–2
ఆదిత్య	18 పేజెస్
శ్రీనివాస	ధమాకా
సుందర్	నువ్వే నా ప్రాణం!

– ఖమ్మంగాంధీచౌక్

అజాగ్రత్తగా వుంటే..!

ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

- బిక్కు బిక్కుమంటూ జీవనం
- ఇళ్లపైనే వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ లైన్
- ఉరుములు, మెరుపుల సమయంలో ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



ఇళ్ల మధ్య నుంచి 11 కేవీ విద్యుత్ లైన్ (ఇన్‌సెట్) విద్యుత్ లైన్ పక్కన బాల్కనీలో నిల్చొన్న బాలుడు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని మోతేనగర్‌లో ఇళ్లపైనే విద్యుత్ లైన్ వేలాడుతూ ప్రమాదకరంగా ఉంది. దశాబ్దాల క్రితం వ్యవసాయ భూములుగా ఉన్న సమయంలో త్రీటౌన్‌లోని పలు అవసరాల రీత్యా మోతేనగర్ మీదుగా 11 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నగరాభివృద్ధిలో భాగంగా ఈ ప్రాంతం కూడా చాలా అభివృద్ధి చెందింది. వ్యవసాయ భూములు నేడు కమర్షియల్ భూములుగా మారడంతో ఆయా భూ యజమానులు వాటిని ప్లాట్లుగా మార్చి విక్రయించారు. విద్యుత్ లైన్ మార్పిడికి రూ.లక్షల్లో ఖర్చవుతుండటంతో ఎవరికి వారు చేసేది లేక తమ ప్లాట్లలో ఇళ్లు నిర్మించుకున్నారు.

చేతికందే ఎత్తులోనే..

20 ఏళ్లుగా ఈ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం జరుగుతున్నా.. ఇంకా ఈ లైన్ ఉన్న ప్రాంతంలో కొన్ని ఖాళీ పాట్లు ఉన్నాయి. విద్యుత్ లైన్ కాల్వొడ్డు నుంచి ఆంజనేయ స్వామి ఆలయం పక్కగా బ్లూసమ్ పాఠశాల ప్రాంతం, వాసవీ గార్డెన్స్, దాల్ మిల్లుల వైపుగా ఉంది. పలు గృహాల నిర్మాణం కూడా ప్రమాదకరంగా జరిగినట్లు నిర్మాణాలను చూస్తుంటే అర్థమవుతుంది. భవనం ఎక్కితే మొదటి అంతస్తులోనే విద్యుత్ వైర్లు చేతులకు అందే ఎత్తులో దాదాపు 15 నుంచి 20 వరకు విద్యుత్ స్తంభాలు ఆ కాలనీలో ఉన్నాయి. ఈ స్తంభాలను రహదార్ల వెంటకు మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

తరచూ ప్రమాదాలు..

వానలు, తుపానులు వచ్చిన సమయంలో ఉరుములు, మెరుపులకు ఆయా ఇళ్లలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల కాలంలో ఓ మహిళ భవనంపై నుంచి విద్యుత్ లైన్ ప్రభావం తెలియక నీళ్లను కిందకు పోసింది. ఈక్రమంలో నీళ్లు విద్యుత్ లైన్ తగిలి ప్రమాదానికి గురైంది. అంతేకాక ఇటీవల కోతుల గుంపు ఇళ్ల మధ్యకు వచ్చి విద్యుత్ వైర్లను తాకడంతో రెండు కోతులు చనిపోయాయి. ఉరుములు, మెరుపులు, వానలు వచ్చిన సమయాల్లో అనేక సార్లు ఎలక్ట్రికల్ వస్తువులు కాలిపోతున్నాయని ఈ ప్రాంత వాసులు చెబుతున్నారు.

షిఫ్టింగ్ చార్జీలు చెల్లిస్తేనే..

ఖమ్మం కార్పొరేషన్ పరిధి 35వ డివిజన్‌లో ఉన్న మోతేనగర్‌లో విద్యుత్ లైన్ మార్పిడి అంశంపై ప్రభుత్వ శాఖలు పట్టించుకోవటం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీలో ప్రజాప్రతినిధులు అధికారులు, కార్పొరేటర్లు మారుతున్నా సమస్య మాత్రం ఎక్కడ వేసినగొంగలి అక్కడే అన్న చందంగా ఉంది. ఎన్నికల సమయంలో కానీ మరి ఏ ఇతర సమయాల్లో ఈ ప్రాంతానికి వచ్చే ప్రజాప్రతినిధులకు ఈ సమస్యపై ఈ ప్రాంత వాసులు వివరిస్తూనే ఉన్నా.. వాగ్దానాలు ఇచ్చి ఓట్లు వేయించుకోని ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. కొద్ది నెలల క్రితం విద్యుత్ శాఖ అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించి లైన్ మార్పిడికి రూ. 2,48,935ల ఖర్చవుతుందని అంచనాలు వేశారు. అక్కడ నివాసం ఉండేవారు లేదా ప్రభుత్వ శాఖలు ఎవరైనా లైన్ షిఫ్టింగ్ చార్జీలు చెల్లిస్తే పనులు చేస్తామని స్పష్టం చేశారు. అంతమొత్తం చార్జీలు చెల్లించలేమని ప్రభుత్వం సమస్య గుర్తించి పరిష్కరించాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

పేరుకే రక్షణ చర్యలు..

ఇళ్ల మధ్య నుంచి వెళ్లే 11 కేవీ విద్యుత్ లైన్ నుంచి కాపాడుకునేందుకు తగు జాగ్రత్తలు పడుతూనే ఉన్నారు. భవనంపై విద్యుత్ లైన్‌కు ఆరడుగుల దూరం వరకు ముళ్ల కంచెలు వేసుకోవటం, విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లకుండా రక్షణ చర్యలు తీసుకోవటం వంటివి తీసుకుంటూనే ఉన్నారు. అయినప్పటికీ మొదటి అంతస్తులో ఉన్న వారు బాల్కనీలోకి, కిందకు వెళ్లే క్రమంలో ఆ విద్యుత్ లైన్ ప్రమాదకరంగానే ఉంది. ఇక బాల్కనీల్లో ఆటలు ఆడినా, పెద్దలు బట్టలు ఆరవేసిన, ఇతర వస్తువుల కోసం ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా విద్యుత్ ప్రమాదానికి గురిగాక తప్పదు.

భయంభయంగా ఉంటున్నాం..



వర్షాలు కురిసినా, ఉరుములు, మెరుపులు వచ్చినా సమయాల్లో భయంభయంగా ఉంటున్నాం.ఇళ్లలో ఉపకరణాలు కాలిపోతున్నాయి. ఇంటిపైకి వెళ్లాలన్నా.. పిల్లలను బిల్డింగ్‌పైకి వెళ్లకుండా చూడాలన్నా.. జాగ్రత్త పడాల్సి వస్తోంది. విద్యుత్ లైన్ సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి.

– విలాసాగరపు రజినీ, మోతేనగర్, ఖమ్మం

ప్రభుత్వం పట్టించుకోవాలి..



ప్రభుత్వం మోతేనగర్‌లో విద్యుత్ లైను సమస్యను పట్టించుకోవాలి. 11 కేవీ హైటెన్షన్ విద్యుత్ తీగల మధ్య ప్రమాదకరంగా జీవనం సాగిస్తున్నాం. ఏళ్లు గడుస్తున్నా.. ఎవ్వరూ పట్టించుకోవటం లేదు. ప్రమాదాన్ని గుర్తించి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

– లూనావత్ నారాయణ, మోతేనగర్, ఖమ్మం

షిఫ్టింగ్ చార్జీలు చెల్లిస్తే పరిష్కరిస్తాం..

మోతేనగర్‌లో విద్యుత్ లైన్ సమస్య పరిష్కరించబడాలంటే లైన్ షిఫ్ట్ చేయక తప్పదు. లైన్ షిఫ్టింగ్ చార్జీలు చెల్లిస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తాం. స్థానికులు లేదా ప్రభుత్వ శాఖలు లేదా మరెవరైనా అంచనా ప్రకారం చార్జీలు చెల్లిస్తే వెంటనే పనులు చేయిస్తాం.

– ఎస్.రామారావు, డీఈ, ఖమ్మం నగరం

108 సిబ్బందికి అభినందన



ప్రశంసాపత్రం అందజేస్తున్న సీపీ

ఖమ్మం వైద్యవిభాగం: పోలీస్ ఈవెంట్ల సందర్భంగా సేవలదించిన 108 సిబ్బందిని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ అభినందించారు. గతనెల 8వ తేదీ నుంచిప్రారంభమైన ఈవెంట్లలో పరేడ్ మైదానంలో 108 సిబ్బంది పాల్గొని అస్వస్థతకు గురైన వారికి చికిత్స చేశారు. ఈమేరకు ఈవెంట్లు ముగిసిన నేపథ్యాన పైలెట్లు ఖాద్రీ, రాం, ఈఎంటీలు వినోదరావు, శ్రీనివాసరావును సీపీ సన్మానించగా, 108 జిల్లా మేనేజర్ భూమా నాగేందర్, ఎమర్జెన్సీ ఎగ్జిక్యూటివ్ రాకేష్ అభినందించారు.

కేసు నమోదు..

నేలకొండపల్లి: తన చెల్లి భర్త వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఓ అన్న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన కృష్ణ, వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని భార్య నాగమణిని ఇబ్బందులు గురి చేయడంతో పాటు కొడుతున్నాడు. ఈక్రమంలో నాగమణి అన్న లింగయ్య స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కృష్ణపై వేధింపుల కేసు నమోదు చేశారు.

దాడి ఘటనలో ముగ్గురిపై..

ఓ వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదైంది. పోలీసులు కథనం ప్రకారం.. మండలంలోని కోనాయిగూడెంకు చెందిన గూడెల్లి వరాలు అనే వ్యక్తి గత నెల 29న ముగ్గు విక్రయించుకుని ఇంటికి తిరిగి వస్తున్నాడు. ఈక్రమంలో అమ్మగూడెంకు చెందిన వాసంశెట్టి వేణు, అజయ్, మరొకరు రాజేశ్వరపురం కాల్వ వద్ద కాపు కాసి దాడి చేశారు. దీంతో తలకు తీవ్ర గాయాలు కాగా బాధితుడి కుమారుడు గోపి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై స్రవంతి తెలిపారు.

లేబర్ కోడ్లను రద్దు చేయాలి



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న వెంగమ్మ, తదితరులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని మంచికంటి నగర్‌లో రాడ్ బెండింగ్ మేస్త్రీలు–వర్కర్స్ యూనియన్ నూతన కార్యాలయాన్ని బుధవారం ఇన్‌చార్జ్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చల్లా వెంగమ్మ, కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మూదం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కార్మికుల పాలిట గుదిబండలుగా తయారైన నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5న 10 లక్షల మందితో ఢిల్లీలో జరిగే కార్మిక కర్షక ర్యాలీని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. లింగా క్రిష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దోనోజు లక్ష్మయ్య, మేడికొండ నాగేశ్వరరావు, టీవీ రమణ, సాగర్ల రాంచంద్రం, బేగరి నరసింహారావు, సీఐటీయూ త్రిటౌన్ కన్వీనర్ ఎర్ర మల్లికార్జున్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్‌రావు, సారంగి రమణ, అమరబోయిన లింగయ్య, పోతం సీతారాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ..

టీఎస్ యూటీఎఫ్, పీఆర్‌టీయూ క్యాలెండర్లు..

నేలకొండపల్లి: మండలంలోని సింగారెడ్డిపాలెంలో టీఎస్ యూటీఎఫ్ నూతన క్యాలెండర్, డైరీలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా సాయమందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, తహసీల్దార్ దారా ప్రసాద్, ఎంపీడీఓ కె.జమలారెడ్డి, ఎంఈఓ రాములు, సంఘం బాధ్యులు గోవిందరావు, గురవయ్య, రవి, కిరణ్, సురేష్, నవాబు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు రత్నకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య క్యాలెండర్..

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం నగర ఆర్యవైశ్య నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా సంఘ కార్యాలయంలో భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, ఆర్యవైశ్య ప్రముఖులు మేళ్లచెర్వు వెంకటేశ్వరావు, డాక్టర్ పులిపాటి ప్రసాద్, కె.వెంకటేశ్వరావు, చిన్నికృష్ణారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు గోళ్ల రాధాకృష్ణమూర్తి శ్రీనివాస్, దేవకి శ్రీనివాసరావు గుప్త, గెల్లా రవి, బలరామమూర్తి, డీపీసీరావు, సతీష్, రామకృష్ణ, హనుమంతరావు, వరప్రాద్,దివాకర్, రవికుమార్,జయరామ్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం మామిళ్లగూడెం: క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల క్యాలెండర్..

తిరుమలాయపాలెం: జిల్లా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం మండల విద్యాశాఖ అధికారి బీవీ రామాచారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ ఈయూ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్, నోడల్ అధికారి వాసిరెడ్డి జ్యోతి, ఉపేందర్, వీరబాబు, నాగరాజు, చంద్రశేఖర్, అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినుల ప్రతిభ



ప్రతిభ చూపిన గురుకుల విద్యార్థినులు

నేలకొండపల్లి: ఇంటర్ సొసైటీలో ఇటీవల జరిగిన పోటీల్లో నేలకొండపల్లి గురుకుల పాఠశాల విద్యార్థినులు జిల్లాస్థాయిలో పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గత నెలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసానిలో జరిగిన ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్ పోటీల్లో వారు సత్తా చాటారు. సత్తా చాటిన వారిలో కె.శ్రావణి, టి.స్రవంతి(కబడ్డీ), కె.దివ్య (బాల్‌బ్యాట్‌మెంట్), అంజిలి(షాట్‌పుట్)లో విజేతగా నిలిచారు. బుధవారం గురుకుల పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి బి.రాములు, నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, ప్రిన్సిపాల్ ఉజ్వలకుమారి, ఈవూరి ప్రమీలా రాణి తదితరులు విద్యార్థినులను అభినందించారు.

జిల్లా స్థాయి పోటీలకు ‘త్రివేణి’ విద్యార్థి

ఖమ్మం సహకారనగర్: సోషల్ స్టడీస్ ఫోరం నిర్వహించిన సాంఘిక శాస్త్రం మండల స్థాయి ప్రతిభా పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపుడి వీరేంద్రచౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ బుధవారం పాఠశాలలో విద్యార్థిని పులబాల లక్ష్మినరిని అభినందించి ఈ నెల 7వ తేదీన జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

జాతీయ విద్యా సదస్సుకు ‘గీతాంజలి’ కరస్పాండెంట్



టీవీ అప్పారావు

ఖమ్మంసహకారనగర్: శ్రీనివాసనగర్‌లోని గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ టీవీ.అప్పారావు గురువారం హైదరాబాద్‌లో జరగనున్న నేషనల్ ఎడ్యుకేషనల్ మ్యాగజైన్ జాతీయ సదస్సులో పాల్గొననున్నారు. ఈ విషయాన్ని డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్ తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయమందిస్తున్న రవీందర్‌రెడ్డి

నేలకొండపల్లి: మండల వైఎస్సార్‌టీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ హరీఫ్‌ను ఆ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల పీఏ నంద్యాల రవీందర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఇటీవల హరీఫ్ నాయనమ్మ హుస్సేన్‌బీని కోల్పోవడంతో ఓదార్చి రూ.25 వేల నగదును ఆర్థిక సాయమందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండల అధ్యక్షుడు గూగులోత్ రూప్లా నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సూరేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో..



చెక్కు అందిస్తున్న జెడ్పీచైర్మన్ కమల్‌రాజ్

ఖమ్మం సహకారనగర్: కామేపల్లి మండలం గోవిద్రాలబంజరకు చెందిన లకావత్ విక్రమ్‌కు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.20వేల ఆర్థిక సాయం ప్రకటించగా బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ చేతుల మీదుగా అందించారు. జెడ్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విక్రమ్ గత నెలలో జరిగిన క్రాస్ కంట్రీ రన్నింగ్ పోటీల్లో పాల్గొని జాతీయస్థాయికి ఎంపిక కాగా ఈ నెల 8న అస్సాంలో జరిగే పోటీల్లో పాల్గొంటున్నందున ఫౌండేషన్ తరపున ఈ సాయమందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, చేతన ఫౌండేషన్ బాధ్యులు సీతారామయ్య, చంద్రకాని నవీన్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

కేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెంలో ఖమ్మం వైరా ప్రధాన రోడ్డు నిర్మాణ పనుల్లో పనిచేస్తున్న ఒరిస్సాకు చెందిన ముఖేష్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం సమాచారం తెలుసుకున్న కేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5వేలు ఆర్థిక సాయమందించారు. బానోత్ కీమా, భూక్యా రాంబాబు, తేజావత్ రామోజీ, తిరుపతిరావు, చంద్రకాని లింగారావు తదితరులు పాల్గొన్నారు.

‘తుమ్మల’ నివాళి

ఖమ్మంమయూరిసెంటర్: మామిళ్లగూడెంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ప్రముఖ నవలా రచయిత చావా శివకోటి దశదిన కర్మలకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివకోటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామినేని వెంకటయ్య, తుపాకుల ఏడుకొండలు స్వామి, బండి జగదీష్, మద్ది మల్లారెడ్డి,తేజావత్ పంతులు నాయక్, సింగు రాజయ్య, జంగం భాస్కర్, బానోత్ కృష్ణ, బానోత్ వీరన్న పాల్గొన్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి



మిర్చి తోటను పరిశీలిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: తెగుళ్లు, తామర పురుగులతో నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బీరోలు గ్రామంలో సోమలింగం మిర్చి తోటను పరిశీలించి మాట్లాడారు. లక్షలు పెట్టి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదనితెలిపారు.నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, నాయకులు అచ్చా ఉప్పలయ్య, పేరం వెంకటేశ్వర్లు, వీరస్వామి, కట్ట వెంకన్న, హరీష్, సోమలింగం, బ్రహ్మచారి, వీరన్న, హరినాథ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

యాసంగి వరి పరిశీలన..



నారుమడులను పరిశీలిస్తున్న అధికారులు

కామేపల్లి(కారేపల్లి): కామేపల్లి గ్రామంలో యాసంగి వరి పంట నారుమడులను మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారాదేవి బుధవారం పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో నారుమడుల్లో అగ్గితెగులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి.వేధిత, రైతులు బాణోతు నరేష్, కంపసాటి సురేష్, మరికంటి రమేష్, వీరన్న పాల్గొన్నారు.

విజయవంతమైన టీఎల్‌ఎం మేళా..

ప్రభుత్వ విద్యాలయాల్లో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన టీఎల్‌ఎం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆయా మండలాలకు చెందిన ఉపాధ్యాయులు సబ్జెక్టులకు సంబంధించి పలు బోధనాభ్యాస సామగ్రి ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలను విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా విద్యాలయాలను సందర్శించి పరిశీలించారు. ఈ మేళాలో ఉపాధ్యాయులు తయారు చేసిన సామగ్రి పరికరాల ప్రదర్శనకు అధికారులు బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



నేలకొండపల్లి: బుద్దారం ప్రదర్శనను పరిశీలిస్తున్న డీఈఓ సోమశేఖర్‌శర్మ



తిరుమలాయపాలెం: బోధనోపకరణాలను పరిశీలిస్తున్న సీఎంఓ రాజశేఖర్



ఖమ్మం సహకారనగర్: ఎన్నెస్పీ కాలనీ హైస్కూల్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మేయర్ నీరజ. తదితరులు



కామేపల్లి(కారేపల్లి): పరికరాల ప్రదర్శనలను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

దళితులపై దాడులను అరికట్టాలి



తహసీల్దార్‌కు వినతి ప్రతం ఇస్తున్న నాయకులు

నేలకొండపల్లి: దళితుల, గిరిజనులపై దాడులను అరికట్టాలని ఇఫ్టూ జిల్లా నాయకులు పగిడికత్తుల రామదాసు డిమాండ్ చేశారు. ఈమేరకు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ దారా ప్రసాద్‌కు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దళిత భూములను ప్రభుత్వం లాక్కోవటం దారుణం అన్నారు. నేటికి దళిత, గిరిజన తండాల్లో కనీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తోళ్ల సురేష్, సామాజిక కార్యకర్త కనకపూడి రవికుమార్ ఉన్నారు.